క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



డీడీకి స్వాగతం పలుకుతున్న కార్యాలయ సిబ్బంది

కర్నూలు(అర్బన్): జిల్లా ఎస్సీ సంక్షేమం, సాధికారత అధికారిణిగా జె.రంగలక్ష్మిదేవి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్‌పీఎస్‌ఎన్ రెడ్డి కుడా వైస్ చైర్మన్‌గా డెప్యూటేషన్‌పై వెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా తూర్పు గోదావరి జిల్లాలో డీడీగా పనిచేస్తున్న రంగలక్ష్మిదేవిని ప్రభుత్వం కర్నూలుకు బదిలీ చేసింది. ఈ నేపథ్యంలో ఆమె జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనను కలిసి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కార్యాలయ పర్యవేక్షకులు వీరప్రకాష్, మనోహర్, సిబ్బంది నిజాం, రవి, తదితరులు ఆమెకు పూలబొకే అందించి స్వాగతం పలికారు.

అక్రమ బదిలీలు రద్దు చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

కర్నూలు(సెంట్రల్): స్టేట్ ఆడిట్ డైరెక్టర్ చేసిన అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయాలని ఏపీ ఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు వెంగళరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఏపీ ఎన్‌జీఓ, ఏపీ జేఏసీ, ఆడిట్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి బదిలీలు చేశారని ఆరోపించారు. ఆయనకు కావాల్సిన వారిని జిల్లాల ఆడిట్ అధికారులుగా నియమించుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బదిలీలకు మే 31వ తేదీ వరకు అనుమతి ఇచ్చిందని, అయితే ఆయన మాత్రం జూన్ 6వ తేదీన బదిలీ ఉత్తర్వులు ఇవ్వడం అన్యాయమన్నారు. అక్రమ బదిలీలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నాయకులు జవహర్‌లాల్ కాశన తదితరులు పాల్గొన్నారు.

పక్కా సమాచారంతో రావాలి

కర్నూలు(రాజ్‌విహార్): దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సమావేశానికి వచ్చే సిబ్బంది వాస్తవ సమాచారంతో రావాలని కర్నూలు ఆపరేషన్స్ ఎస్‌ఈ ఎం.ఉమాపతి అన్నారు. మంగళవారం ఆయన కిందిస్థాయి అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 17వ తేదీన సమీక్షా సమావేశానికి కర్నూలుకు వస్తున్న సీఎండీ అన్ని విభాగాల పనితీరును పరిశీలించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లతో పాటు డీఈఈలు, ఏఈఈలు పక్కా సమాచారంతో హాజరు కావాలని సూచించారు. ఇందులో నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు. సీఎండీ డివిజన్లు, సబ్ డివిజన్లు సెక్షన్ల వారిగా సమీక్షిస్తారని తెలిపారు.

జిల్లా అవతరణ దినోత్సవం నిర్వహించాలి



కలెక్టర్ డాక్టర్ జి.సృజనకు వినతిపత్రం ఇస్తున్న జిల్లా మేధావుల వేదిక కమిటీ సభ్యులు

కర్నూలు(సెంట్రల్): జూలై 1 నాటికి కర్నూలు జిల్లా అవతరించి 165 సంవత్సరాలు పూర్తవుతుందని, ఆ రోజున అవతరణ దినోత్సవం నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజనను జిల్లా మేధావుల కమిటీ కోరింది. ఈ మేరకు మంగళవారం వారు కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. కర్నూలు జిల్లాకు నిర్దిష్టమైన చరిత్ర, సంస్కృతి ఉందని, వాటిని యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా మేధావుల వేదిక సమన్వయకర్త ఆచార్య మన్సూర్ రెహ్మాన్, సభ్యులు డాక్టర్ అక్తర్ భాను, జి.సురేంద్రనాథ్, బి.ఇమ్మానియేలు, ఖుద్రతుల్లా ఖాద్రి కోరారు.

17న యోగా పోటీలు

కర్నూలు (రూరల్): 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలులోని ఔట్‌డోర్ స్టేడియంలో ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి యోగా పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీకాంత రెడ్డి, అవినాష్ శెట్టి ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు వివరాలకు 90305 06027 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

రెండు రైళ్లు రద్దు

కర్నూలు (రాజ్‌విహార్): దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న నిర్వహణ, మరమ్మతు, అభివృద్ధి పనుల కారణంగా రెండు రైళ్ల రాకపోకలను రద్దు చేస్తున్నట్లు చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సీహెచ్ రాకేష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. డోన్- గుంటూరు మధ్య నడిచే రైలు (నంబర్ 17227/17228) మంగళవారం నుంచి ఈనెల 18వ తేదీ వరకు రద్దు చేశారు. అలాగే నంద్యాల- కర్నూలు మధ్య నడుస్తున్న (07498), కర్నూలు -గుంతకల్లు (07292) రైళ్లను ఈనెల 17 వరకు రెండున్నర గంటల పాటు ఆలస్యంగా నడుస్తాయని పేర్కొన్నారు.

పేద కుటుంబాలకు ధీమా



'కర్నూలు నగరంలోని జొహరాపురం ఇందిరమ్మ కాలనీలో జయకృష్ణ, లక్ష్మీదేవి దంపతులు నివసిస్తున్నారు. భర్త వృత్తి రీత్యా దినసరి పనులు చేసుకుంటున్నాడు. పేద కుటుంబం. కిడ్నీ చెడిపోవడం, శ్వాస సంబంధ వ్యాధితో ఈ నెల 1న చనిపోయాడు. ఆ కుటుంబం వైఎస్సార్ బీమా పథకంలో నమోదై ఉండడంతో నామినీగా ఉన్న భార్య లక్ష్మీదేవికి తక్షణ మట్టి ఖర్చుల కింద రూ.10 వేలను సచివాలయ సిబ్బంది అందజేశారు. ఆదారం కోల్పోయిన ఆ కుటుంబం రోడ్డున పడకుండా త్వరలోనే రూ.లక్ష పరిహారాన్ని ప్రభుత్వం ఆమె ఖాతాలో జమ చేయనుంది.

- వైఎస్సార్ బీమా ద్వారా ఆదుకుంటున్న ప్రభుత్వం
- సహజ మరణానికి రూ.లక్ష- ప్రమాదానికి రూ.5 లక్షలు పరిహారం
- తక్షణ ఉపశమనం కింద రూ.10 వేలు అందజేత
- బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుంది



వైఎస్సార్ బీమా నమోదు చేస్తున్న వలంటీర్



బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు ఆర్థిక సాయం అందిస్తున్న సచివాలయ సిబ్బంది, నాయకులు

కర్నూలు (టౌన్): పేదలను అన్ని విధాలుగా ఆదుకోవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ బీమాను అమల్లోకి తెచ్చింది. నిరుపేద కుటుంబాల్లోని వ్యక్తులు అనారోగ్యంతోనో, ప్రమాదంలోనో చనిపోతే మట్టి ఖర్చులకు కూడా అప్పులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇక కుటుంబానికి అండగా నిలిచే ఇంటిపెద్ద చనిపోతే వారి కష్టాలు వర్ణణాతీతం. అలాంటి కుటుంబాలను ఆదుకునేలా ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తూ వైఎస్సార్ బీమా పథకాన్ని అమలుచేస్తోంది. తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలన్నీ ఈ పథకానికి అర్హులు. 2019 నుంచి పథకం అమల్లోకి వచ్చినా 2020 నుంచి కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని 133 సచివాలయాల్లో వలంటీర్ల ద్వారా బీమా నమోదు కార్యక్రమం చేపట్టారు. రెండేళ్లు కరోనా వల్ల ఇబ్బందులు వచ్చినా ప్రతి వలంటీర్ తెల్లరేషన్ కార్డుదారులను గుర్తించి ఇంటి పెద్ద ఏవరైతే ఉంటారో వారందరినీ నమోదు చేయించారు.

అర్హులు ఏవరంటే....

పేదలు, అసంఘటిత రంగంలో పనిచేసే వారందరూ ఈ పథకానికి అర్హులు. ఈ పథకం ద్వారా ఉచితంగానే బీమా పొందవచ్చు. రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. అలాగే ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, బ్యాంకు ఖాతా వివరాలు, మొబైల్ నంబర్ అవసరముంటుంది. కుటుంబ పెద్ద సహజ మరణం పొందినా లేకుంటే ప్రమాదవశాత్తు మరణించినా బీమా పరిహారం అందేలా జగనన్న సర్కార్ వైఎస్సార్ బీమా పథకాన్ని తీర్చిదిద్దింది. 18 సంవత్సరాల నుంచి 70 ఏళ్ల వరకు వయస్సు కలిగిన వారు నమోదు చేసుకోవచ్చు. 18 – 50 ఏళ్ల వ్యక్తి సహజంగా మరణిస్తే ఆ కుటుంబానికి రూ.లక్ష అందజేస్తారు. ప్రమాదవశాత్తు మరణించినా శాశ్వత అంగవైకల్యం పొందినా రూ.5 లక్షలు పరిహారం నామినీ బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. బీమా క్లెయిమ్ చేసిన 15 రోజుల్లోగా డబ్బులు మంజూరవుతాయి. తక్షణ ఉపశమనం కింద రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేస్తారు. పేదలపై బీమా ప్రీమియం భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. లబ్ధిదారుడికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య, పాలసీ నంబర్ కేటాయిస్తారు. పథకానికి సంబంధించి సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 155214 టోల్ ఫ్రీ నంబర్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి అర్హత కలిగిన వారిని ఈ స్కీమ్‌లో నమోదు చేస్తారు.

నామినిలుగా ఇంటి సభ్యులే....

ఈ పథకంలో లబ్ధిదారుడితో పాటు నామీనిలుగా లబ్ధిదారుడి భార్య, 21 ఏళ్ల కుమారుడు, పెళ్లికాని కుమార్తె, వితంతువు కుమార్తె లేదా ఆమె పిల్లలు, తల్లిదండ్రులు ఉంటారు.

కర్నూలులో 78,322 మంది లబ్ధిదారులు

పేద కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకానికి విస్తృతంగా ప్రచారం కల్పించింది. ప్రతి సచివాలయం పరిధిలో వలంటీర్లు ఇంటింటికీ తిరిగి అర్హులైన వారిని బీమా పథకంలో నమోదు చేశారు. ఇప్పటివరకు కర్నూలు, పాణ్యం, కోడుమూరు అర్బన్ పరిధిలో 78,322 మంది లబ్ధిదారులను గుర్తించారు. ఇప్పటికే పలు కుటుంబాలకు ఈ పథకం అండగా నిలిచింది. లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని నగరపాలక అధికారులు వెల్లడించారు.

హామీల అమల్లో జగనన్నకు సాటిలేరు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి

కర్నూలు(రాజ్‌విహార్): ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం జగన్‌కు మరొకరు సాటిలేరని కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లోని తన కార్యాలయంలో 12, 13, 14 వార్డుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసగించారని, సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే 98 శాతం హామీలు అమలు చేసి మాట నిలుపుకున్నారని కొనియాడారు. ప్రభుత్వ చేసిన, చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ నాయకురాలు విజయమనోహరి, కార్పొరేటర్ క్రాంతి కుమార్, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బిల్లుల విడుదల

తుగ్గలి : ఉపాధి హామీ కింద మండలంలో చేపట్టిన దాదాపు 270 పనులకు సంబంధించిన బిల్లులు రూ.1.72,5000 విడుదలైనట్లు మంగళవారం ఏపీఓ రామకృష్ణ తెలిపారు. పండ్ల తోటల పెంపకం , ప్రభుత్వ భవన నిర్మాణాలు, సీసీరోడ్లు తదితర పనులకు సంబంధించిన బిల్లులు అప్‌లోడ్ చేశామన్నారు. వారంలోగా రైతులు, కాంట్రాక్టర్ల ఖాతాల్లోకి నగదు జమ అవుతాయన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి



బంగారుపేటలో లబ్ధిదారురాలికి సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

కర్నూలు(రాజ్‌విహార్): పేదల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ సూచించారు. ఆయన మంగళవారం సాయంత్రం స్థానిక 13వ వార్డులో మున్సిపల్, సచివాలయ సిబ్బందితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. బంగారుపేట వీధుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో సంక్షేమ రాజ్యం నడుస్తోందన్నారు. సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్పొరేటర్ విజయలక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

వలంటీర్లకు సత్కారం

కర్నూలు (టౌన్): వలంటీర్ వ్యవస్థ వల్లే ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక కౌన్సిల్ హాలులో వలంటీర్‌కు వందనం కార్యక్రమం నిర్వహించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన వలంటీర్లను ఘనంగా సత్కరించారు. అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, డిప్యూటీ మేయర్లు సిద్దారెడ్డి రేణుక,నాయకల్లు అరుణ వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

కర్నూలు(రాజ్‌విహార్): ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉందని ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో వైద్య ఆరోగ్య శాఖలోని కాంట్రాక్టు ఉద్యోగులు మంగళవారం సాయంత్రం సీఎం, కర్నూలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక పాతబస్తీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు ప్రకటన చేయడం అభినందనీయమని సంతోషం వ్యక్తం చేశారు.

జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక



ఎంపికైన ఆంధ్రప్రదేశ్ జట్టు క్రీడాకారులు

కర్నూలు(రూరల్):మహారాష్ట్రలోని పూణేలో ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి జూనియర్ బాలుర (అండర్–18) రగ్బీ పోటీలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టును రగ్బీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.రామాంజనేయులు మంగళవారం బీ.క్యాంప్ క్రీడా మైదానంలో ప్రకటించారు. పోటీలకు ఎంపికైన్న క్రీడాకారులు సాగర్, మహేంద్ర, సింహాద్రి, రాంబాబు, నరసింహారెడ్డి, రాజు, రవికుమార్ రెడ్డి, చంద్రశేఖర్, అనిల్, దుర్గాప్రసాద్, తేజ, మనోజ్‌ను అభినందించారు. టీం మేనేజర్‌గా గణేష్ (చిత్తూరు), కోచ్‌గా వంశీకుమార్ (నెల్లూరు) వ్యవహరిస్తారని తెలిపారు.

బ్యాంకు ఖాతాల్లోని లోపాలను సరిచేయండి

- వివిధ కారణాలతో పెట్టుబడి సాయం రూ.46 కోట్లు వెనక్కి
- వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ కమిషనర్ వెల్లడి

కర్నూలు(అగ్రికల్చర్): వైఎస్ఆర్ రైతు భరోసా 5వ ఏడాది మొదటి విడత పెట్టుబడి సాయం వివిధ కారణాలతో కొంతమంది రైతుల బ్యాంకు ఖాతాలకు జమ కాలేదని, వీటిని వెంటనే సరిచేయడంపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ కమిషనర్ హరికిరణ్ సూచించారు. ఆధార్ ఇన్ యాక్టివ్, బ్యాంకు ఖాతాల్లో తప్పులు ఉండటం తదితర కారణాలతో పెట్టుబడి సాయం దాదాపు రూ. 46 కోట్లు వెనక్కి వచ్చిందని తెలిపారు. మంగళవారం గుంటూరు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ఈ నెల 16వ తేదీలోపు లోపాలను సవరించాలని, 17న బ్యాంకు ఖాతాలకు పెట్టుబడి సాయం విడుదల చేస్తామని వివరించారు. ఈ–క్రాప్ సాగు విస్తీర్ణాన్ని బట్టి రైతుభరోసా కేంద్రాల ఇన్‌చార్జీలను రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. సచివాలయ ఉద్యోగుల బదిలీలకు ముందే రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి పీఎల్ వరలక్ష్మి, ఏడీఏలు సాలురెడ్డి, మహమ్మద్ ఖాద్రీ, గిరీష్, సునీత, అగ్రానమీ ఏడీఏ బాలవర్ధిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు పోలీసులకు ఎస్పీ ప్రశంస

ఓర్వకల్లు: పోలీసు శాఖలో పని చేస్తున్న ఐదుగురిని ఎస్పీ కృష్ణకాంత్ రివార్డులతో అభినందించినట్లు ఎస్‌ఐ తెలిపారు. మంగళవారం జరిగిన జిల్లాస్థాయి నేర సమీక్షలో గుడ్ సర్వీసు ఎంట్రీ కింద ఓర్వకల్లు పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్‌ఐ మల్లికార్జున, హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, పోలీసులు బలరాం, ఖాదర్‌బాషా, హోంగార్డు పుల్లయ్యను ప్రశంసా పత్రాలతో పాటు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున రివార్డులను అందజేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. పోలీసు శాఖలో అత్యుత్తమ సేవలు అందించి మంచి పేరు తీసుకరావాలని ఎస్పీ సూచించినట్లు వారు పేర్కొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్



కల్లూరు జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు విద్యా కానుక కిట్లను అందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: విద్యతో చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం కల్లూరు అర్బన్ కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యేతో పాటు, ఎంఈఓ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్య చిన్నారులకు ఇచ్చే గొప్ప ఆస్తి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ జగనన్న విద్యా కానుక ద్వారా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, షూ, బెల్టు, టై, బ్యాగు తదితర వస్తువులను ఉచితంగా అందిస్తున్నారన్నారు. పేదలు తమ పిల్లల చదువులకు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో అమ్మ ఒడి, జగనన్న గోరు ముద్ద పథకం ద్వారా నూతన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు వివరించారు. మనబడి నాడు–నేడు పథకం కింద పాఠశాల రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే తమ ధ్యేయమన్నారు. ప్రధానోపాధ్యాయులు హుస్సేన్, వైఎస్సార్‌సీపీ నాయకులు వీరయ్య, శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి పెద్దపీట

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే తన స్వగృహంలో.. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) కింద నియోజకవర్గంలోని అర్హులైన 16 మందికి రూ.23,95,000 చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ వర్తించని వ్యాధులకు ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ కింద ఆర్థిక సహాయం చేస్తుందన్నారు.

16న మిథున సంక్రమణం

కర్నూలు కల్చరల్: మిథున సంక్రమణం పురస్కరించుకొని ఈనెల 16వ తేదీ స్థానిక సూర్య నారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజింగ్ ట్రస్టీ శివరామకృష్ణ తెలిపారు. సూర్యభగవాన్ మూల విరాట్‌కు సుగంధ జలాభిషేకం, సూర్యారాధన కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. కృత్తిక నక్షత్ర ప్రయుక్త శ్రీవల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి కావడి సేవలు, అభిషేకాలు, సుబ్రహ్మణ్య హోమాలు, కల్యాణోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భక్తులందరూ పాల్గొనవచ్చని విజ్ఞప్తి చేశారు.

16 నుంచి క్రీడా పోటీలు

కర్నూలు(రూరల్): ప్రపంచ ఒలింపిక్ డే సందర్భంగా కర్నూలు నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు విద్యార్థులకు ఇంటర్ స్కూల్స్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ నిర్వహించనున్నట్లు జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జగదీశ్‌కుమార్, శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. 16న తైక్వాండో, స్కేటింగ్, బాస్కెట్‌బాల్, జూడో, అథ్లెటిక్స్, 17న యోగా, టెన్నికాయిట్, వాలీబాల్, సెపక్ తక్రా, హ్యాండ్‌బాల్ 18న ఉషూ, స్విమ్మింగ్, 19న ఫుట్‌బాల్, కబడ్డీ, జిమ్నాస్టిక్, 20న చెస్, క్యారమ్స్ పోటీలు జరుగుతాయన్నారు. వివరాలకు 92474 00100 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

విద్యా కానుక కిట్ల పంపిణీ



విద్యాకానుక అందజేస్తున్న కర్నూలు మండల ఎంపీపీ వాసు వెంకటేశ్వరమ్మ

కర్నూలు (టౌన్): కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంపీపీ వాసు వెంకటేశ్వరమ్మ విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. నాడు – నేడు కార్యక్రమం ద్వారా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు వచ్చాయన్నారు. ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంతి జగనన్నకే దక్కుతుందన్నారు. గతంలో పాఠశాలలు ప్రారంభించి రోజులు, నెలలు గడిచినా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించలేని దుస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం పాఠశాలలు తెరిచిన రోజే పుస్తకాలు, దుస్తులు, షూస్, సాక్స్ తదితర విద్యా సామగ్రి ఇచ్చారన్నారు. అనంతరం విద్యార్థినులకు విద్యా కానుక పంపిణీ చేశారు. ఎంపీడీవో ఆజంఖాన్, సర్పంచ్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని పార్టీలు కలిసొచ్చినా జయం జగనన్నదే



మాట్లాడుతున్న సుభాష్ చంద్రబోస్

కర్నూలు(రాజ్‌విహార్): రానున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఎన్ని పార్టీలతో కలిసి పోటీ చేసినా విజయం జగనన్నకే వరిస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ అన్నారు. మంగళవారం స్థానిక సీ.క్యాంప్ సెంటర్‌లోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలంతా వైఎస్సార్‌సీపీ పక్షాన ఉండడంతో చంద్రబాబులో ఓటమి భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. అందుకే బీజేపీ, జనసేనలతో కలిసి అవకాశవాద రాజకీయాలకు తెరలేపుతున్నారని, దీన్ని ప్రజలు అంగీకరించరని వెల్లడించారు. ప్రజల మద్దతు మెండుగా ఉన్న వైఎస్సార్‌సీపీని ఓడించనడం ఎవరితరం కాదని స్పష్టం చేశారు. దేశంలో అత్యధికంగా ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమే అని, ప్రతి పేదింటికి రూ.లక్షల విలువైన పథకాలు అందించారని గుర్తుచేశారు. ప్రజలకు చేసిన మంచే రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తుందని, అందుకే తమ అధినేత వై నాట్ 175 అని చెబుతున్నారన్నారు. ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగువేస్తామని చెప్పారు. పార్టీ నాయకులు అర్జున్, శేఖర్, రాముడు, మహేష్, మధు పాల్గొన్నారు.

ఎన్‌సీడీ సర్వే పూర్తి చేయాలి

కర్నూలు(హాస్పిటల్): జిల్లాలో ఎన్‌సీడీ సర్వే త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. ఆమె మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మండలస్థాయి వైద్య సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రతి ఏఎన్‌ఎం రోజుకు ఐదుగురి లెక్కన వారానికి 30 మందికి స్క్రీనింగ్ చేసేలా చూడాలన్నారు. సర్వేలో వెనకబడిన కమ్మరచేడు, గజ్జిహళ్లి, సి.బెళగల్ మండలాల అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. గర్భిణులకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. ప్రతి వారం మండలస్థాయి వైద్యాధికారులతో సమావేశం నిర్వహించి మెరుగైన వైద్య సేవలందించేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ రామగిడ్డయ్యను ఆదేశించారు. రక్తహీనతతో బాధపడుతున్న వారికి అవసరమైన ఇంజెక్షన్లు, మాత్రలు అందించాలన్నా రు. బోధకాలు, క్షయ, అతిసారం పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించాలన్నారు. క్షయ నియంత్రణాధికారి డాక్టర్ ఎల్.భాస్కర్, డీఐఓ డాక్టర్ వై.ప్రవీణ్‌కుమార్, మలేరియా అధికారి నూకరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా కో–ఆర్డినేటర్ డాక్టర్ రఘు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దండి

కర్నూలు(సెంట్రల్): గార్గేయపురం సమీపంలోని నగరవనం, ఓర్వకల్లు రాక్ గార్డెన్స్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి ఆమె మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డిస్ట్రిక్ట్ టూరిజం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి కళాశాల, పాఠశాలల్లో విద్యార్థులకు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై అవగాహన కోసం టూరిజం క్లబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. కేతవరంలోని ఆది మానవుడి చిత్రాలు, తుగ్గలి మండలం ఎర్రగుడి సమీపంలో అశోకుని శిలా శాసనాలను ప్రజలు వీక్షించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. టూరిజం రీజనల్ డైరెక్టర్ రామచంద్ర, జిల్లా టూరిజం అధికారి విజయ, కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పత్తి ఓబులయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి శివశంకర్‌రెడ్డి, డీఈఓ రంగారెడ్డి, ఆర్కియలాజీ ఏడీ రజిత, కేవీఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఇందిరాకాంతి పాల్గొన్నారు.

రైలు సర్వీసు పొడిగించేందుకు చర్యలు

కర్నూలు(రాజ్‌విహార్): మచిలీపట్నం -కర్నూలు మధ్య రాకపోక లు సాగిస్తున్న ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను పొడిగించేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఈ రైలు వారంలో మూడు రోజులు రాకపోకలు సాగిస్తోంది. అయితే మానపాడు, గద్వాల, రాయచూరు మీదుగా మంత్రాలయం రోడ్డు స్టేషన్ వరకు పొడిగించాలని విన్నపాలు రావడంతో అందుకు అధికారులు స్పందించారు. రైలు సేవలను పొడిగించేందుకు ట్రాఫిక్, ట్రాకింగ్, సిగ్న ల్, మంత్రాలయం రోడ్డు స్టేషన్‌లో రైలు నిలిపేందుకు సౌకర్యాలు, ఇతర సాధ్య, అసాధ్యాలపై నివేదిక ఇవ్వాలని గుంతకల్లు డివిజన్ అధికారులను దక్షిణ మధ్య రైల్వే అధికారులు కోరారు. ఈ నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకునే వీలున్నట్లు అధికారులు తెలిపారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
1) MAHINDRA ALFA DX DIESEL BSVI 2022 MODEL AP39 UE 7927
2) APE XTRA LDX+ PU BS VI 2022 MODEL AP39 UB 6470
3) BAJAJ RE DIESEL BS VI 2022 MODEL AP39 UF 2189
4) APE XTRA LDX+ PU DIESEL BS6 2022 MODEL AP39 UF 1384
Cell : 99594 60083
62-65, 1st Floor, SV Complex, R S Road, KURNOOL.